ARMY RECRUITMENT IS FREE OF COST. DO NOT PAY ANY ONE FOR IT. UNFAIR MEANS OF ENROLMENT WILL RENDER YOU LIABLE FOR ACTION UNDER LAW. HAVE FAITH ON YOURSELF.
ఆర్మీ ఎంపిక ఉచితముగా చేయబడును. ఎవరికి ఏవిధమైన రుసుము చెల్లించనవసరము లేదు. ఎంపిక సమయమందు అభ్యర్థులు నకిలీ డాక్యుమెంట్లు తప్పుడు సమాచారము సమర్పించినట్లు తెలితే శిక్షింపబడుదురు.

TATTOOS ARE NOT PERMITTED ON ANY PART OF THE BODY. SMALL RELIGIOUS TATTOOS OR NAMES ON THE INNER FACE OF FOREARM AND ON REVERSE OF PALM (DORSAL SIDE) ARE PERMITTED ON CASE TO CASE BASIS.
పచ్చబొట్లు కలవారు శరీరములో ఏ భాగమునందు ఉండినను అనుమతింపబడదు. మోచేతి వెనుక క్రింది భాగమునందు మరియు అరచేతి క్రింది భాగమునందు చిన్న పచ్చబొట్లు ఉన్నచో పరిస్థితులబట్టి అనుమతించబడును.

RECRUITMENT PROCESS IS COMPUTERISED. CANDIDATES ARE BIOMETRICALLY REGISTERED AND CHECKED AT ALL STAGES OF SCREENING. IT IS ONLY YOUR HARD WORK THAT WILL HELP NOT THE FALSE PROMISES MADE BY MIDDLEMEN / TOUTS.
మీ శ్రమను మీరు నమ్మండి. మధ్యవర్తులు మోసపూరిత మాటలతో మోసగించెదరు. వారు మీకు ఏ విధమైన సహాయం చేయలేరు. మీరు ఏ సమయమునందైనను విచారించబడుదురు.

# ARMY RECRUITMENT RALLY - SRIKAKULAM

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ - శ్రీకాకుళం

## From 13 Feb 2015 to 23 Feb 2015

## AT KODIRAM MURTHY STADIUM & GOVT COLLEGE, SRIKAKULAM

## 13 ఫిబ్రవరి 2015 నుండి 23 ఫిబ్రవరి 2015 వరకు

## కోడిరాం మూర్తి స్టేడియం & గవర్నమెంట్ కాలేజ్, శ్రీకాకుళం

**1.** An open recruitment rally will be conducted from **13 Feb 2015 to 23 Feb 2015 at Kodiram Murthy Stadium & Govt College, Srikakulam** to enroll soldiers for the Indian Army in Soldier General Duty, Soldier Technical, Soldier Nursing Assistant, Soldier Tradesman, Soldier Clerk/Store Keeper Technical categories and DSC (only for ex-service man).

**13 ఫిబ్రవరి నుండి 23 ఫిబ్రవరి 2015 వరకు కోడిరాం మూర్తి స్టేడియం & గవర్నమెంట్ కాలేజ్, శ్రీకాకుళం** నందు అభ్యర్థులకు సోల్జర్ జనరల్ డ్యూటీ, సోల్జర్ టెక్నికల్, సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్, సోల్జర్ ట్రేడ్స్‌మేన్ మరియు సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్ విభాగాలలో మరియు డి.ఎస్.సి. (ఎక్స్ సర్వీస్ మేన్ వారికి మాత్రమే) క్యాటగిరీలకు ఆర్మీ ర్యాలీ ప్రోగ్రామ్ నిర్వహించబడును.

**2. Recruitment Programme.** The Screening (Document checking and issue of run slip) will be carried out at Govt College (opposite Kodiram Murthy Stadium) while selection events such as Physical Fitness Test (PFT), Physical Measurement Test (PMT) and Medical Examination will be conducted at Kodiram Murthy Stadium as per under mentioned programme. Only those candidates who have collected tokens from Govt College (opposite Kodiram Murthy Stadium) the previous day will be eligible for screening on the day mentioned for respective category :-

**ప్రవేశ నిర్మాణము.** కోడిరాం మూర్తి స్టేడియంకు ఎదురుగా ఉన్న గవర్నమెంట్ కళాశాల యందు సర్టిఫికెట్లు పరిశీలన మరియు దేహధారుడ్య పరీక్షలు, శారీరక కొలతలు క్రింద చెప్పబడిన విధముగా నిర్వహింపబడతాయి. గవర్నమెంట్ కళాశాల యందు ముందురోజు టోకెన్స్ జారీచేయబడతాయి. ఇది తీసుకున్నవారు అర్హులు. తేదీలను ఈ క్రింద పట్టికలో తెలియజేయటమైనది.

| Ser. No. | Category | Districts | Issue of Tokens (wef 1600 hours to 0600 hours, next day) | Documents Checking & Issue of Running Slip | Physical Fitness Test and Physical Measurement Test |
|---|---|---|---|---|---|
| (a) | Soldier-General Duty<br>సోల్జర్ జనరల్ డ్యూటీ | Srikakulam and West Godavari<br>శ్రీకాకుళం మరియు ప॥ గోదావరి | 13 Feb 2015<br>13 ఫిబ్రవరి 2015 | 14 Feb 2015<br>14 ఫిబ్రవరి 2015 | 15 Feb 2015<br>15 ఫిబ్రవరి 2015 |
| (b) | | Visakhapatnam and East Godavari<br>విశాఖపట్నం మరియు తూ॥ గోదావరి | 14 Feb 2015<br>14 ఫిబ్రవరి 2015 | 15 Feb 2015<br>15 ఫిబ్రవరి 2015 | 16 Feb 2015<br>16 ఫిబ్రవరి 2015 |
| (c) | | Vizianagaram, Krishna and Yanam (Puducherry)<br>విజయనగరం, కృష్ణా మరియు యానాం (పుదుచేరి) | 15 Feb 2015<br>15 ఫిబ్రవరి 2015 | 16 Feb 2015<br>16 ఫిబ్రవరి 2015 | 17 Feb 2015<br>17 ఫిబ్రవరి 2015 |
| (d) | Soldier-Technical (Avn/Amn) & Soldier Nursing Asst (NA/NAVT)<br>సోల్జర్-టెక్నికల్ & సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ | Srikakulam, Vizianagaram and Yanam (Puducherry)<br>శ్రీకాకుళం, విజయనగరం మరియు యానాం (పుదుచేరి) | 16 Feb 2015<br>16 ఫిబ్రవరి 2015 | 17 Feb 2015<br>17 ఫిబ్రవరి 2015 | 18 Feb 2015<br>18 ఫిబ్రవరి 2015 |
| (e) | | Visakhapatnam, East Godavari, West Godavari and Krishna<br>విశాఖపట్నం, తూ॥ గోదావరి, ప॥ గోదావరి మరియు కృష్ణా | 17 Feb 2015<br>17 ఫిబ్రవరి 2015 | 18 Feb 2015<br>18 ఫిబ్రవరి 2015 | 19 Feb 2015<br>19 ఫిబ్రవరి 2015 |
| (f) | Soldier-Tradesman (All Arms)<br>సోల్జర్ ట్రేడ్స్‌మేన్ | Visakhapatnam, East Godavari, West Godavari and Krishna<br>విశాఖపట్నం, తూ॥ గోదావరి, ప॥ గోదావరి మరియు కృష్ణా | 18 Feb 2015<br>18 ఫిబ్రవరి 2015 | 19 Feb 2015<br>19 ఫిబ్రవరి 2015 | 20 Feb 2015<br>20 ఫిబ్రవరి 2015 |
| (g) | | Srikakulam, Vizianagaram and Yanam (Puducherry)<br>శ్రీకాకుళం, విజయనగరం మరియు యానాం (పుదుచేరి) | 19 Feb 2015<br>19 ఫిబ్రవరి 2015 | 20 Feb 2015<br>20 ఫిబ్రవరి 2015 | 21 Feb 2015<br>21 ఫిబ్రవరి 2015 |
| (h) | Soldier-Clerk / Store Keeper Technical<br>సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్ | Srikakulam, Vizianagaram and Yanam (Puducherry)<br>శ్రీకాకుళం, విజయనగరం, మరియు యానాం (పుదుచేరి) | 20 Feb 2015<br>20 ఫిబ్రవరి 2015 | 21 Feb 2015<br>21 ఫిబ్రవరి 2015 | 22 Feb 2015<br>22 ఫిబ్రవరి 2015 |
| (j) | | Visakhapatnam, East Godavari, West Godavari and Krishna<br>విశాఖపట్నం, తూ॥ గోదావరి, ప॥ గోదావరి మరియు కృష్ణా | 21 Feb 2015<br>21 ఫిబ్రవరి 2015 | 22 Feb 2015<br>22 ఫిబ్రవరి 2015 | 23 Feb 2015<br>23 ఫిబ్రవరి 2015 |
| (k) | # DSC (Ex Serviceman only)<br>డిఫెన్స్ సెక్యూరిటీ కార్ప్స్ | Srikakulam, Visakhapatnam, East Godavari, West Godavari and Krishna, Vizianagaram, and Yanam (Puducherry)<br>శ్రీకాకుళం, విశాఖపట్నం, తూ॥ గోదావరి, ప॥ గోదావరి, కృష్ణా, విజయనగరం, మరియు యానాం (పుదుచేరి) | | | 23 Feb 2015<br>23 ఫిబ్రవరి 2015 |
| (l) | Tradesman Aptitude Test<br>ట్రేడ్స్‌మేన్ అప్టిట్యూడ్ పరీక్ష | All candidates who had cleared PFT / PMT on 20 & 21 Feb 2015 20,21 ఫిబ్రవరి 2015 న పి.ఎఫ్.టి. / పి.ఎమ్.టి. పూర్తి చేసిన అభ్యర్థులు | | 22 Feb 2015<br>22 ఫిబ్రవరి 2015 | |

# Only for those ex-serviceman whose application have been verified by concerned Record offices and pre-medical done by RMO/INHS Kalyani

**Running Slip will be issued at Sports Ground, Govt College, (opposite Kodiram Murthy Stadium) Srikakulam.**

**NOTE** / **గమనిక :**

(a) Candidates who have qualified 10+2 with vocational subjects are not eligible for screening for Soldier Technical, Soldier Clerk / Store Keeper Technical categories. They can apply for Soldier Tradesman/ Soldier General Duty categories if meeting required percentage of marks.

(10+2) ఇంటర్ మీడియట్ స్థాయి వృత్తివిద్యా కోర్సులు చేసిన అభ్యర్థులను సోల్జర్ టెక్నికల్, సోల్జర్ క్లర్క్/సోల్జర్ స్టోర్ కీపర్ టెక్నికల్ ట్రేడులకు అనుమతించబడరు. అట్టి అభ్యర్థులను సోల్జర్ జనరల్ డ్యూటీ/ట్రేడ్స్‌మేన్ నందు అనుమతించబడును.

(b) Candidate who have undertaken Class X Board Examination with Vocational subjects are eligible for enrolment as Soldier Tradesman category only.

పదవ తరగతిలో వృత్తివిద్యా సబ్జక్టులు ఎంపిక చేసుకున్నవారు కూడా సోల్జర్ ట్రేడ్స్‌మేన్‌కి అర్హులు.

(c) Candidate who have undertaken Andhra Pradesh Open School Society Examination are also eligible for enrolment.

ఎ.పి. ఓపెన్ స్కూల్ సొసైటి పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులు కూడా ప్రవేశమునకు అర్హులు.

(d) Candidate who are between 17½ years and 18 years of age (i.e. whose date of birth is between **14 Feb 1997** to **14 Aug 1997**) must bring 'Consent' certificate from their parents / guardian.

18 సంవత్సరములలోపు అభ్యర్థులు తల్లిదండ్రుల / సంరక్షకుని నుండి ధృవీకరణ పత్రమును తీసుకురావలయును.

(e) Sportsman who have represented India at International level and State at National level in the last 2 years are eligible for relaxation in Physical Standards and Bonus Marks as per laid down policies on the subject.

క్రీడల్లో, గత 2 సంవత్సరములలో అంతర్జాతీయ క్రీడల్లో భారత జట్టుకై ఆడినవారిని మరియు జాతీయ క్రీడల్లో రాష్ట్రం కొరకు ఆడినవారికి ఫిజికల్ టెస్ట్‌లో సడలింపు మరియు బోనస్ మార్క్స్, ప్రస్తుతం ఉన్న విధానంబట్టి లభిస్తాయి.

(f) Sportsman who have represented District at State level and University Team or Regional Team at District level will be eligible for relaxation in Physical Standards and Bonus Marks only in case they have earned 1st/2nd position in last 2 years.

క్రీడల్లో, గత 2 సంవత్సరములలో మొదటి లేక రెండవ స్థానం సంపాదించుకున్న క్రీడాకారులు, రాష్ట్ర స్థాయిలో ఆడిన జిల్లా జట్టులోకాని, జిల్లా స్థాయిలో ఆడిన విశ్వవిద్యాలయం జట్టులోకాని లేక ఇతర ప్రాంతీయ జట్టులోకాని, వీరికి ఫిజికల్ టెస్ట్‌లో సడలింపు మరియు బోనస్ మార్క్స్, ప్రస్తుతం ఉన్న విధానంబట్టి లభిస్తాయి.

(g) Candidates who have NCC 'C' certificate are exempted from CEE for recruitment into Soldier General Duty and Soldier Tradesman categories. Candidates holding NCC 'B' and 'A' certificates are eligible for Bonus Marks in CEE as authorized.

ఎన్.సి.సి. 'సి' సర్టిఫికెట్ ఉన్నవారికి సోల్జర్ జనరల్ డ్యూటీ మరియు ట్రేడ్స్‌మేన్‌లో సి.ఇ.ఇ. నుండి విముక్తి లభిస్తుంది. ఎన్.సి.సి. 'ఎ' మరియు 'బి' సర్టిఫికెట్ ఉన్నవారికి సి.ఇ.ఇ. లో బోనస్ మార్క్స్ ప్రస్తుతం ఉన్న విధానంబట్టి లభిస్తాయి.

(h) Candidates who have NCC 'C' certificate and have also participated in Republic Day Parade are exempted from CEE for recruitment into Army in all categories.

ఎన్.సి.సి. 'సి' సర్టిఫికెట్ కలిగిఉండి మరియు గణతంత్ర దినోత్సవములో పాల్గొన్నవారికి ఎటువంటి ఆర్మీ వర్గానికైనా పాల్గొనడానికి సి.ఇ.ఇ. నుండి విముక్తి లభిస్తుంది.

**CANDIDATES WHO HAVE COLLECTED TOKENS SHOULD REPORT TO GOVT COLLEGE (OPPOSITE KODIRAM MURTHY STADIUM, SRIKAKULAM, AT 0400 HOURS ON THE SCHEDULED DATE AS PER PROGRAMME GIVEN ABOVE FOR SCREENING. ENTRY WILL CLOSE AT 0700 HOURS IN THE MORNING EVERY DAY.**

**అభ్యర్థులు వారికి నిర్ణయించిన తేదీలలో కోడిరాం మూర్తి స్టేడియం & గవర్నమెంట్ కాలేజ్ నందు ఉదయం 4.00 గంటలకు హాజరుకావలయును. ఉదయం 7.00 గంటల తరువాత ఎంట్రీ గేట్ మూయబడును.**

**3. Eligibility Conditions / అర్హత నిబంధనలు**

| S.No. | Categories<br>వివిధ గ్రూపులు | Height<br>ఎత్తు | Weight<br>బరువు | Chest<br>ఛాతి | Educational Qualification<br>విద్యార్హత |
|---|---|---|---|---|---|
| (a) | Soldier General Duty<br>సోల్జర్ జనరల్ డ్యూటీ | 166 cms | 50 kgs | 77 cms with 5 cms Expansion<br>77 సెం.మీ. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. ఎక్కువ ఉండవలెను | SSC/10th pass with min 33%, D Grade (33-40) in each subject & min 45% or C-2 grade or 4.75 points in aggregate.<br>SSC / 10వ తరగతిలో 33% మార్కులు ఉత్తీర్ణత లేక డి గ్రేడ్‌లో (33-40) ప్రతి సబ్జక్టులో 45% మార్కులు లేక సి-2 గ్రేడ్ లేక 4.75 పాయింట్స్ కలిగియుండాలి.<br>OR 10+2 simple pass లేక 10+2 సాధారణ ఉత్తీర్ణత<br>& 8th pass Schedule Tribe (ST) / Adivasi candidates also eligible.<br>లేక 8వ తరగతి ఉత్తీర్ణత కేవలం ఎస్.టి., ఆదివాసి అభ్యర్థులకు. |
| (b) | Soldier Technical<br>సోల్జర్ టెక్నికల్ | 165 cms | 50 kgs | 77 cms with 5 cms Expansion<br>77 సెం.మీ. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. ఎక్కువ ఉండవలెను | **Soldier Technical**<br>(a) 10+2 / HSC (Intermediate) pass in Science with Physics, Chemistry, Maths and English with minimum 45% in aggregate and pass in each subject.<br>10+2 ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్ మరియు ఇంగ్లీషునందు 45% ఉత్తీర్ణత. OR<br>(b) 10th class pass in with min 50% marks in aggregate, if 3 yrs. Diploma in Engineering from an AICTE recognized institute. 3 సం॥ల డిప్లమా (ఇంజనీరింగ్) ఎ.ఐ.సి.టి.ఇ. చేత గుర్తింపబడిన విద్యా సంస్థ నుండి పొందిన వారికి, 10వ తరగతిలో 50% ఉత్తీర్ణత కలిగి ఉండాలి.<br>**Soldier Technical Aviation / Ammunition Examiner**<br>(a) 10+2 / HSC (Intermediate) pass in Science with Physics, Chemistry, Maths and English as compulsory subject with minimum 50% in aggregate and 40% marks in each subject. 10+2 ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్ నందు మరియు ఇంగ్లీషునందు 50% ఉత్తీర్ణత మరియు 40% ప్రతి సబ్జెక్ట్‌లో. OR<br>(b) 10th class pass with minimum 50% marks in aggregate, if 3 yrs Diploma in Engineering (Mechanical/Electrical/Automobiles/Computer Science/Chemical Engg and Electronic & Instumentation Engg) from an AICTE recognized institute.<br>3 సం॥ల డిప్లమా ఇంజనీరింగ్ (మెకానికల్/ఎలక్ట్రికల్/ఆటోమొబైల్స్/కంప్యూటర్ సైన్స్/కెమికల్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్) లో ఎ.ఐ.సి.టి.ఇ. చేత గుర్తింపబడిన విద్యా సంస్థ నుండి పొందిన వారికి, 10వ తరగతిలో 50% ఉత్తీర్ణత కలిగి ఉండాలి. |

| S.No. | Categories<br>వివిధ గ్రూపులు | Height<br>ఎత్తు | Weight<br>బరువు | Chest<br>ఛాతి | Educational Qualification<br>విద్యార్హత |
|---|---|---|---|---|---|
| (c) | Soldier Nursing Assistant (NA / NAVT)<br>సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ | 165 cms | 50 kgs | 77 cms with 5 cms Expansion<br>77 సెం.మీ. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. ఎక్కువ ఉండవలెను | (a) 10+2 / Intermediate pass in Physics, Chemistry, Biology and English with 40% marks in each subject and 50% marks in aggregate or in case of candidate having B.Sc Degree with Botony, Zoology, Bio Science and English (Simple pass), stipulation of marks laid down at 10+2 level is waived off.<br>అభ్యర్థులు 10+2 / ఇంటర్‌మీడియట్ నందు ఉత్తీర్ణతతోపాటు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ మరియు ఇంగ్లీష్ 40% మార్కులు లేక సి-2 గ్రేడ్ ప్రతి సబ్జక్టులో మరియు 50% లేక 5 పాయింట్స్ మొత్తంలో. (లేదా) బి.ఎస్.సి., ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, బయాలజీ, బయో సైన్స్ మరియు ఇంగ్లీష్ సాధారణ ఉత్తీర్ణత |
| (d) | Soldier Tradesman (All ARMS)<br>సోల్జర్ ట్రేడ్స్‌మేన్ (ఆల్ ఆర్మ్స్) | 166 cms | 48 kgs | 76 cms with 5 cms Expansion<br>76 సెం.మీ. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. ఎక్కువ ఉండవలెను | **<u>SSC/10th Class / ITI Pass.</u>** For Chef, Dresser, Tailor, Painter, Steward, Artisan (WW), Support Staff (ER) & Washerman trades.<br>**<u>8th Class Pass</u>**. For House Keeper, Mess Keeper & Syce trades<br>హౌస్ కీపర్, మెస్ కీపర్, సైస్ పోస్టులకు 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలెను. చెఫ్, డ్రస్సర్, పెయింటర్, ఆర్టిసన్, స్టీవర్డ్, సపోర్ట్ స్టాఫ్, టైలర్ మరియు వాషర్‌మేన్ పోస్టులకు 10వ తరగతి లేదా ఐ.టి.ఐ. ఉత్తీర్ణులై ఉండవలెను. |
| (e) | Soldier Clerk / Store Keeper Technical<br>సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్ | 162 cms | 50 kgs | 77 cms with 5 cms Expansion<br>77 సెం.మీ. ఊపిరి పీల్చిన తరువాత 5 సెం.మీ. ఎక్కువ ఉండవలెను | (a) 10+2 / Intermediate pass in any stream (Arts, Science & Commerce) with min 40% or C-2 grade in each subject and min 50% or 5 points in aggregate. Should have studied and passed English and Maths/Accts/Book Keeping in Class 10th or 10+2 level with 40% in each subject.<br>అభ్యర్థులు 10+2 / ఇంటర్‌మీడియట్ నందు ఉత్తీర్ణతతోపాటు ఆర్ట్స్ లేక సైన్స్ లేక కామర్స్‌లో 40% మార్కులు లేక సి-2 గ్రేడ్ ప్రతి సబ్జక్టులో మరియు 50% లేక 5 పాయింట్స్ మొత్తంలో. అభ్యర్థి 40% మార్కులతో ఆంగ్లము మరియు మాథ్స్/ఎకౌంట్స్/బుక్ కీపింగ్ 10/10+2 లో చదివి ఉండాలి. OR<br>(b) In case of candidate being graduate with Maths and English as subject in Graduation, stipulation of scoring 40% marks in Maths/English in 10th or 12th and 50% marks is aggregate in class 12th is waived off.<br>గ్రాడ్యుయేషన్‌లో ఆంగ్లము, గణితము నేర్చుకున్న అభ్యర్థులకు పై పేర్కొన్న 10/10+2 లో 40% మార్కుల నిబంధనలు వర్తింపవు. OR<br>(c) If the candidate is a graduate without English and Maths/Accts/Book Keeping as subject he should have scored min 40% in English and Maths/Accts/Book Keeping at least once in Class 10th or 10+2.<br>గ్రాడ్యుయేషన్‌లో ఆంగ్లము మరియు మాథ్స్/ఎకౌంట్స్/బుక్ కీపింగ్ సబ్జక్టులు లేనివారికి 40% మార్కులు 10/10+2 లోన ఆంగ్లము మరియు మాథ్స్/ఎకౌంట్స్/బుక్ కీపింగ్ సబ్జక్టులలో పొంది ఉండాలి. |

**4. <u>Age Group</u> / వయస్సు :** The minimum age of candidates (cut off date) will be as under :-
అభ్యర్థి యొక్క వయో పరిమితి క్రింద వివరించబడిన తేదీల లోపు ఉండవలెను.

| S.No. | Category | Age Criteria |
|---|---|---|
| (a) | Soldier General Duty<br>సోల్జర్ జనరల్ డ్యూటీ | 17 Years & 6 Months to 21 Years<br>(Must be Born between 14 Feb 1994 to 14 Aug 1997)<br>14 ఫిబ్రవరి 1994 నుండి 14 ఆగష్టు 1997 మధ్యలో జన్మించి ఉండవలెను |
| (b) | Soldier Technical & Soldier Nursing Asst<br>సోల్జర్ టెక్నికల్ | 17 Years & 6 Months to 23 Years<br>(Must be Born between 14 Feb 1992 to 14 Aug 1997)<br>14 ఫిబ్రవరి 1992 నుండి 14 ఆగష్టు 1997 మధ్యలో జన్మించి ఉండవలెను |
| (c) | Soldier Tradesman (All ARMS)<br>సోల్జర్ ట్రేడ్స్‌మేన్ (ఆల్ ఆర్మ్స్) | 17 Years & 6 Months to 23 Years<br>(Must be Born between 14 Feb 1992 to 14 Aug 1997)<br>14 ఫిబ్రవరి 1992 నుండి 14 ఆగష్టు 1997 మధ్యలో జన్మించి ఉండవలెను |
| (d) | Soldier Clerk / Store Keeper Technical<br>సోల్జర్ క్లర్క్ / స్టోర్ కీపర్ టెక్నికల్ | 17 Years & 6 Months to 23 Years<br>(Must be Born between 14 Feb 1992 to 14 Aug 1997)<br>14 ఫిబ్రవరి 1992 నుండి 14 ఆగష్టు 1997 మధ్యలో జన్మించి ఉండవలెను |

**5. <u>Other Conditions :</u>**
ఇతర నిబంధనలు :

(a) Indian Army offers certain relaxation to SOS / SOEX / SOW / SOWW for recruitment. Relationship Certificate issued by Records Office concerned duly signed by an officer of the concerned Records / CRO / SRO indicating the full details of the officer signing viz Personal No, Rank, Name and Appointment to make him accountable at any stage subsequentyly is required to be submitted by the candidate.

భారత సైన్యం తన ఎంపికలో కొన్ని సడలింపులు ఎస్.ఒ.ఎస్./ఎస్.ఒ.ఇ.ఎక్స్/ఎస్.ఒ.డబ్ల్యు/ఎస్.ఒ.డబ్ల్యు.డబ్ల్యు కు పేర్కొన్నాయి. ఇందుకొరకై అధికారులచే సంతకము చేసిన రిలేషన్‌షిప్ సర్టిఫికెట్స్ సమర్పించవలెను. రిలేషన్‌షిప్ సర్టిఫికెట్ సంబంధించిన రికార్డ్ / సి.ఆర్.ఒ./ ఎస్.ఆర్.ఒ. వారిచే సంతకం చేయించి ఉండాలి. సంతకం చేసిన అధికారి తన యొక్క నెంబరు, రేంక్, పేరు మరియు అపాయింట్‌మెంట్ మరియు యే ఇతర పత్రములు తన బాధ్యతను తెలుపుతుందో అటువంటి పత్రములు సమకూర్చవలెను.

(b) **Married candidates below 21 years of age are NOT eligible for enrolment into Army.**
21 సంవత్సరముల లోపు పెండ్లి అయిన అభ్యర్థులు ఆర్మి ఎంపికనందు అనుమతించబడరు.

(c) **Tattoos / Engraving** / **పచ్చబొట్లు / శరీరమందు బొమ్మలు**

Only certain types of permanent Body Tattoos are permitted on inner face of forearms i.e. from inside of elbow to wrist and the reverse side of palm/back (dorsal) side of hand. Permanent Body Tattoos on any other part of the body are not acceptable. Candidates have to furnish a declaration certificate at the time of enrolment for not engraving any permanent tattoo on the body during entire service.

పచ్చబొట్లు బయటకు కలవారు ఆర్మీనందు అనుమతించబడరు. (ధార్మిక) దేవుని బొమ్మలు / చిన్న చిన్న పచ్చబొట్లు కలవారిని పరిశీలించి వారిని అనుమతించబడును. అభ్యర్థులు ముందుగానే దీనికి సంబంధించి ఒక ధృవీకరణ పత్రమును సమర్పించవలెను.

**6.** **Selection Procedure :** The undermentioned tests are compulsory for all candidates :

సెలక్షన్ కొఱకు ఈ క్రింది తెలిపిన పరీక్షలలో తప్పనిసరిగా పాల్గొనవలెను.

(a) **Physical Fitness Test** / **శారీరక పరీక్షలు**

(i) 1.6 KM Run in maximum 6 min for Soldier GD and 6 min 20 sec for other category / 1.6 కి.మీ. పరుగుపందెము 6 నిమిషములు సోల్జర్ జి.డి. మరియు 6 నిమిషముల 20 సెకనులు ఇతర క్యాటగిరీలకు.

(ii) Pull Ups, minimum six / పుల్ అప్స్ కనీసము 6 తీయవలెను

(iii) 9 Feet Ditch Jump / 9 అడుగుల కందకము (గొయ్యి)ని దూకుట

(iv) Balancing Beam / ఒక కడ్డీపై నిలబడి చేతులు చాచి బ్యాలెన్స్‌గా నడుచుట

(b) **Physical Measurement Test** / **దేహధారుఢ్య కొలతలు**

As per eligibility requirement of category. కేటగిరిని అనుసరించి శారీరక కొలతలు తీసికొనబడును.

(c) **Medical** / **వైద్య పరీక్షలు**

After completion of physical fitness test and physical measurement tests, successful candidates will have to go through medical examination. The medical examination will be carried out on subsequent dates by team of Army Doctors. శారీరక పరీక్షల అనంతరం ఉత్తీర్ణులు అయిన వారిని మెడికల్ ఎగ్జామినేషన్‌కు అనుమతించెదరు. మెడికల్ పరీక్షలకై నిర్ణయించిన తేది ప్రకారము వైద్య పరీక్షలయందు పాల్గొనవలెను.

(d) **Common Entrance Examination** / **వ్రాత పరీక్ష**

All the candidates (except DSC candidate) who have been declared fit in the medical examination will undergo a Common Entrance Examination which will be conducted by Army Recruiting Office, Visakhapatnam.

వైద్య పరీక్షలో ఉత్తీర్ణులైన ప్రతి అభ్యర్థి (డి.ఎస్.సి. అభ్యర్థులు మినహా) ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, విశాఖపట్నం వారు నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో పాల్గొనవలెను

(e) **CANDIDATES WILL BE PERMITTED TO REGISTER THEMSELVES ONLY FOR ONE CATEGORY, POST CONDUCT OF RUN. MULTIPLE REGISTRATION i.e. REGISTRATION OF A CANDIDATE FOR MORE THAN ONE CATEGORY WILL NOT BE PERMITTED.**

ఫిట్‌నెస్ టెస్టు చేసిన తరువాత అభ్యర్థులు కేవలం ఒక ఆర్మీ వర్గానికి మాత్రమే అర్హులౌతారు. ఇతర ఆర్మీ వర్గాలకు వారు అర్హులు కారు.

**7.** **Documents Required.** Candidates are advised to bring the following documents in original on the day of screening of documents as per rally programme. The documents should preferably be laminated, arranged properly in following sequence and contained in a file cover, along with **two photostat copies** of each certificate **without attestation.** Candidates are advised to check their certificates and marks sheet for mismatch of name, DOB. parents name, school and other particulars in various certificates. Nativity Certificate and 10th class certificate are the basic documents. All seals and language of text should also be in ENGLISH. Production of fake documents & giving false information makes one liable for termination of candidature/service even after enrollment and strict legal action.

**కావలసిన పత్రములు :** అభ్యర్థులు పైన వివరించబడిన తేదీలలో ఒరిజినల్ డాక్యుమెంట్లతో హాజరు కావలయును. ఈ డాక్యుమెంట్లు లామినేషన్ చేయబడి, క్రింద వివరించబడిన వరుసక్రమములో ఫైల్ కవరునందు పొందుపరచుకొని, ప్రతి కాపీకి రెండు ఫోటోస్టాట్ కాపీలను తీసుకురావలయును. నేటివిటీ సర్టిఫికెట్‌లో గెజిటెడ్ ఆఫీసర్ పేరు, హోదా మరియు కార్యాలయము ముద్ర ఇంగ్లీషులో ఉండవలెను. అభ్యర్థులు తమకు సంబంధించిన సర్టిఫికెట్‌లందు పేరు, తండ్రి పేరు మిగిలిన వివరములు సరిగ్గా ఉండునట్లు చూడవలెను. సర్టిఫికెట్ నేటివిటి మరియు పదవ తరగతి సర్టిఫికెట్‌లు తప్పనిసరి, మిగిలిన సర్టిఫికెట్‌లు మరియు అన్ని ఆఫీసు సీల్స్ ఇంగ్లీషునందు మాత్రమే ఉండునట్లు చూడవలెను. మీరు అప్పటికే ఆర్మీలో చేరియున్న, మీరు ఎటువంటి స్థానములోనున్నా లేక ఎన్ని సంవత్సరముల సర్వీసు కలిగియున్నా, తప్పుడు పత్రములు లేక తప్పుడు సమాచారమును ఇచ్చినచో మిమ్మల్ని తొలగించబడును.

(a) **Education Certificates.** SSC onwards.

పదవ తరగతి / ఇంటర్‌మీడియట్ / డిగ్రీ మార్కుల లిస్టు మరియు సర్టిఫికెట్‌లు.

(b) **Nativity, Community, Caste, Date of Birth Certificate.** Candidates must produce only latest Automated Nativity, Community and Date of Birth Certificates issued by District Administration of Andhra Pradesh with SSID No. It should have English text also.

నేటివిటి, కమ్యూనిటి, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ ఇంగ్లీషు భాషలో తహాశీల్దారు లేదా మండల రెవెన్యూ ఆఫీసర్ గారిచే సంతకము చేయబడి, యస్ యస్ ఐ డి నెంబరుతో ఆఫీసు సీలు ఇంగ్లీషులో ఉండవలెను.

(c) **Schedule Tribe (ST) candidate (for Soldier General Duty) only.** Schedule Tribe (ST) candidates should bring Schedule Tribe Certificate issued by RDO / MRO.

యస్.టి. అభ్యర్థులు, ఆర్.డి.ఓ. / ఎం.ఆర్.ఓ. చే ధృవీకరించిన షెడ్యూల్డ్ ట్రైబ్ సర్టిఫికెట్ తీసుకురావలెను.

(d) Character certificate in English text from Village Sarpanch / Administrative officer in English language (not older than three months as on **14 Feb 2015**)

గ్రామ సర్పంచ్ / పాలనాధికారి చే ఆంగ్లములో ధృవీకరించిన క్యారెక్టర్ సర్టిఫికెట్. (14, ఫిబ్రవరి 2015 నాటికి మూడు నెలల ముందు)

(e) Transfer certificate / అభ్యర్థి యొక్క ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్

(f) NCC / Sports / ITI & Computer Certificate of O++ level, if held.
ఎన్.సి.సి. / స్పోర్ట్స్ / ఐ.ఐ.టి. & కంప్యూటర్ సర్టిఫికెట్.

(g) In case of Non Matric Candidates, Transfer Certificate duly verified by District Education Officer (DEO) and Mark Sheet of last examination passed, affixed with school seal and attested by Head Master.
నాన్ మెట్రిక్ అభ్యర్థులకు డి.ఇ.ఒ. చే జారీ చేయబడిన ఒరిజినల్ టి.సి. మరియు ఉత్తీర్ణత అయిన మార్కుల షీటు మీద హెడ్ మాస్టర్ సంతకము మరియు స్కూలు సీలు ఉండవలెను. హెడ్ మాస్టర్ అటెస్ట్ చేసిన ఆఖరి పరీక్ష మార్కుల షీటు ఉత్తీర్ణత పత్రం.

(h) In case of son of Servicemen / Ex Servicemen, Relationship certificate duly signed by Chief Record Officer or respective Record Office with date of birth, joint photographs of the candidate with his father.
సర్వీస్ మెన్ / ఎక్స్ సర్వీస్ మెన్ కుమారులకు, చీఫ్ రికార్డ్ ఆఫీసర్ లేక సమానమైనటువంటి రికార్డ్ ఆఫీసర్ చే సంతకం చేసినటువంటి రిలేషన్‌షిప్ సర్టిఫికెట్ సమర్పించవలెను. ఇందులో పుట్టిన తేది, తండ్రి, కుమారుడు కలిసి తీసుకున్న ఫోటో ఉండవలెను.

(j) There is a provision for instant enrolment for son of War Widows and Battle Casualties, eligible candidates to contact Army Recruiting Office, Visakhapatnam.
యుద్ధం వలన విధవరాలయిన కుమారులు మరియు యుద్ధంలో గాయపడినవారికి ప్రత్యేక అవకాశము కలదు. ఇందుకొరకై ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్, విశాఖపట్నం వారిని సంప్రదించగలరు.

(k) Twelve latest coloured 34 x 45mm passport size photographs not taken earlier than **14 Aug 2014** with **Name and Date of Birth Printed on bottom of photographs of the candidates.**
క్రొత్తగా తీయించుకున్న 34×45 యమ్.యమ్. సైజుతో 12 ఫోటోలు. 14 ఆగష్టు 2014 తారీకు తరువాత తీసిన ఫోటోలు తీసికొనబడును. పేరు మరియు పుట్టిన తేది ఫోటోకి క్రింద భాగమునందు వ్రాయవలెను.




(l) **CANDIDATES WHO ARE NOT IN POSSESSION OF ABOVE MENTIONED DOCUMENTS, WILL NOT BE ALLOWED TO PARTICIPATE IN THE RECRUITMENT RALLY.**
పై పేర్కొన్న పాస్‌పోర్ట్ ఫోటో మరియు నేటివిటి సర్టిఫికెట్ లేని అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొనుటకు అనుమతించబడదు.

8. **Pay and Allowances and other Facilities.** After enrollment, a soldier is entitled to get approx Rs 14,000/- PM and allowances as admissible alongwith other facilities such as entitled Ration/Ration Money, Clothing, Medical for self and dependents, Accommodation and Railway Warrant for self and dependents, Group Housing Scheme, Army Group Insurance Scheme of Rs 25,00,000/-. Fully paid Annual Leave of 60 days, Casual Leave 30 days, medical leave as recommended by medical authority and leave encashment 30 days in a calendar year and maximum 300 days in service.
అభ్యర్థి ఎంపికైన తరువాత జీతముగా సుమారు రూ. 14,000/- ప్రతి నెల మరియు రేషను / రేషను ధనము, బట్టలు, వైద్యము తనకు / తనపై ఆధారపడినవారికి, రైల్వే వారెంట్ తనకు / తనపై ఆధారపడినవారికి, గ్రూప్ హౌసింగ్ స్కీమ్, గ్రూప్ ఇన్సూరెన్సు రూ. 25,00,000/-లు, సంవత్సరమునకు వేతనముతో కూడిన 60 రోజుల సెలవలు మరియు 30 రోజులు ఆకస్మిక సెలవు (క్యాసువల్ లీవ్) మరియు వైద్యుల సిఫారస్ మేరకు అవసరమైన వైద్యపరమైన సెలవులు పొందగలరు. సంవత్సరమును 30 రోజుల సెలవు దినములు, ప్రతి సంవత్సరము 30 రోజుల చొప్పున తన సర్వీసునందు 300 రోజులకు ఆర్థిక సెలవుగా వేతనము పొందగలరు.

9. **Pension.** Service pension is admissible to an individual on completion of mandatory minimum service and subject to rank.
పదోన్నతులను బట్టి, చేసిన సంవత్సరములను బట్టి సర్వీసు పెన్షన్ నిర్ణయించబడును

10. **Promotion.** A Sepoy can become an Officer/Junior Commissioned Officer subject to certain conditions.
నిబంధనల ప్రకారము పదోన్నతులు, ఒక సిపాయి ఆఫీసర్ / జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్‌గా ప్రమోట్ చేయబడును

11. **Advisory : / సలహాలు**

(a) Candidates to be self contained for food and water on the day of screening and subsequent days. No one will be allowed to go out of Rally Ground during the Documentation / Screening / Medical Test.
అభ్యర్థులు తమ సర్టిఫికెట్‌ల పరిశీలన, దేహ ధారుఢ్య పరీక్షల మరియు మెడికల్ జరుగు సమయమందున ఆహారమును మరియు మంచినీరును తామే ఏర్పాటు చేసికొనవలెను. అభ్యర్థులకు సంబంధించిన వారిని సర్టిఫికెట్‌ల పరిశీలన, దేహ ధారుఢ్య పరీక్ష మరియు మెడికల్ పరీక్షలు జరుగు సమయమందున ఆ ప్రదేశమున లోనికి అనుమతించబడరు.

(b) Candidates are advised to report to the rally site strictly as per programme given to avoid over crowding and unnecessary waiting at rally site.
అభ్యర్థులందరూ పైన పేర్కొనబడిన సమయమునకు ర్యాలీ ప్రదేశమునకు చేరుకొనవలెను. అనవసరముగా నెట్టుకొనుట, ర్యాలీ జరుగు ప్రదేశమందు నిలబడుట చేయరాదని హెచ్చరించడమైనది.

(c) Candidates are advised to take care of their documents / belongings against theft during Rally.
ర్యాలీ యందు అభ్యర్థులు తమ సాక్ష్యాధార పత్రములు మరియు సామానులకి పూర్తి బాధ్యత వహించాలి.

(d) Any type of mobiles phones, recording devices, electronic gadgets are not permitted at the Rally site. No seperate arrangement will be made for their safe custody.
మొబైల్స్ మరియు ఏ ఇతర సాంకేతిక పరికరములు, ర్యాలీ జరుగుచున్న ప్రదేశమునందు అనుమతించబడదు. సురక్షణ కొరకు ప్రత్యేక సౌకర్యములు ఏమియు కల్పించబడవు.

(e) After completion of successful run, candidates are advised to attach relevant Educational Certificates attested by Mandal Education Officials and Mandal Revenue Officials during documents checking time. Failure to do so may result in cancellation of candidature.
మండల విద్యా ఉద్యోగుల మరియు మండల రెవెన్యూ ఉద్యోగులచే ధృవీకరించబడిన విద్యా పత్రములు అభ్యర్థులు పరుగుల పోటీ యెడల సమర్పించవలెను. లేని పక్షములో అభ్యర్థులు వారి అభ్యర్థిత్వాన్ని కోల్పోతారు.

12. **<u>Caution for all Candidates :</u> / అభ్యర్థులకు జాగ్రత్తలు**

(a) Candidates to be aware that on enrolment into the Indian Army, there will be certain implications and restrictions on the fundamental rights guaranteed to him by the constitutions of India as per provision of the Army Act 1950 and Army Rule 1954. The candidate will have to furnish an undertaking to the effect during enrolment.

ఆర్మీలో చేరిన యెడల అభ్యర్థులుకు కొన్ని ప్రత్యేక నిబంధనలు, నిషేధములు వర్తిస్తాయి. కొన్ని సమయములందు ఇటువంటి చర్యలు ప్రాథమిక, మానవతా హక్కులను ఉల్లంఘించిన విధముగా ఉంటాయి. కాని ఇవన్నీ చట్టపరంగా ఆర్మీ యాక్ట్ 1950 మరియు ఆర్మీ రూల్స్ 1954 ప్రకారము వర్తిస్తాయి. దీనికి సహకరిస్తూ అభ్యర్థి ముందుగా సంతకం చెయ్యాలి.

(b) Army will not be responsible for any injury or death caused to any candidate during recruitment process/ tests. The candidates will participate at their own risk.

రిక్రూట్‌మెంట్ ర్యాలీలో ఎవరైనను గాయపడిన మరియు మరణించిన ఆర్మీకి సంబంధము ఉండదు. అభ్యర్థులు వారి నైతిక మరియు స్వంత బాధ్యతపై ర్యాలీలో పాల్గొనవలెను.

(c) Recruitment is a free service and candidates are cautioned against falling victim to unscrupulous elements / middlemen / agents / touts. Paying money to agents / touts is punishable offence. Candidates are advised not to waste time and money on such activities. No one can help except your hard work.

ఆర్మీలో ఉద్యోగుల ఎంపిక ఉచితంగా నిర్వహించబడును. అభ్యర్థులు, దళారులను / మోసపూరితమైన మాటలు చెప్పువారిని / మధ్యవర్తులను కాని రూల్సుకు విరుద్ధముగా చేయువారిని / డబ్బును అడుగుట కాని నేరము. అభ్యర్థులను డబ్బులు చెల్లించరాదని, దళారులతో సంభాషించుట సమయమును వృధా పరచుటయేనని తెలియపరచుచున్నాను. ఎవరును మీరు ఏవిధమైన సహాయము చేయలేరు. కేవలం మీయొక్క (శ్రమ, పట్టుదల) కృషి ఆధారముగానే ఎంపిక జరుగుతుంది.

(d) Biometric Identification and hand writing analysis is done at each stage. Imposters will be caught and handed over to Police.

బయోమెట్రిక్ మరియు చేతి వ్రాతని పరిశోధించడంవల్ల మోసం చేయాలనుకున్న అభ్యర్థులను గుర్తించి వారిని పట్టుకొని పోలీసులకు అప్పగింపబడును.

(e) Use of any unfair means will make the candidate liable to disqualification at all stages of recruitment whenever found. He will be handed over to Police thereafter.

అభ్యర్థులు పొందుపరచిన డాక్యుమెంట్ల వివరములు తప్పుడువని, తయారు చేసినవని, నకిలీవి అని తేలితే జరుగు ఏ సమయములోనైననూ కనుగొనినచో వారిని పట్టుకొని పోలీసులకు అప్పగింపబడును.

(f) In order to implement the new system of marking in Common Entrance Examination marks are awarded as follow :

వైద్య పరీక్ష అనంతరం ఉత్తీర్ణులు అయినవారికి (డి.ఎస్.సి. అభ్యర్థుల మినహా) ఆర్మీ రిక్రూట్‌మెంటు ఆఫీసు పరిధిలో వ్రాత పరీక్ష నిర్వహించబడును. వారు నిర్ణయించిన తేది ప్రకారము పరీక్షకు హాజరు కావలెను. కామన్ ఎంట్రెన్స్ పరీక్షలో దీనిని అమలుపరచుటకై, ఈ క్రింది విధముగా మార్కులు ఇవ్వబడినవి :

| | | | |
|---|---|---|---|
| (i) | For Soldier General Duty and Soldier Tradesman Category<br>సోల్జర్ జనరల్ డ్యూటీ మరియు సోల్జర్ ట్రేడ్స్‌మేన్ క్యాటగిరీ | - | Each Question is graded for 02 Marks and every wrong answer is awarded (-) 1/2 marks i.e. -0.5 marks.<br>ప్రతి ప్రశ్నకు 2 మార్కులు మరియు తప్పు సమాధానమునకు (–)1/2 మార్కులు అనగా –0.5 మార్కులు ఇవ్వబడును. |
| (ii) | For Soldier Clerk / Storekeeper Technical & Soldier Technical Category<br>సోల్జర్ జనరల్ క్లర్క్ / స్టోర్‌కీపర్ టెక్నికల్ మరియు సోల్జర్ టెక్నికల్ క్యాటగిరీ | - | Each Question is graded for 04 Marks and every wrong answer is awarded (-) 01 marks.<br>ప్రతి ప్రశ్నకు 4 మార్కులు మరియు తప్పు సమాధానమునకు (–)01 మార్కులు. |

(g) Production of fake certificates and making of false declaration will lead to cancellation of candidature and criminal prosecution under the law.

మీ డాక్యుమెంట్లు సర్టిఫికెట్లు నకిలీవని తేలిన, అభ్యర్థి యొక్క డాక్యుమెంట్లు ఒరిజినల్ కావని, తయారు చేసినవి అని తేలిన ర్యాలీలోని ఏ సమయమందైననూ అనగా ఫిజికల్, మెడికల్, ఎగ్జామినేషన్ మరియు దిశ్పాచ్‌లలో ఏ సమయమందైననూ తొలగించుటయే కాక, చట్టపరమైన చర్యలు తీసికొనబడును. వారు శిక్షార్హులౌదురు.

(h) All candidates are warned against the use of performance enhancing drugs during Physical Proficiency Test and dope examination of the candidates may be carried out randomly at the rally site. Dope positive candidates will be disqualified.

ర్యాలి యందు నిర్వహించబడే శారీరక మరియు డోప్ పరీక్షల యందు, అభ్యర్థులు శరీర ధృడత్వాన్ని పెంచే ఎటువంటి డ్రగ్స్ తీసుకున్నా లేక డోప్ పాజిటివ్ అయినా వారిని నిర్దాక్షిణ్యంగా తొలగించెదరు.

(j) Military service is a volunteer service.

మిలటరి సిస్టమ్ ఒక వాలంటీర్ సర్వీస్.

(k) For more details see **"www.joinindianarmy.nic.in"**

పూర్తి వివరముల కొరకు ఈ వెబ్‌సైట్ చూడగలరు. www.joinindianarmy.nic.in

(l) Enrollment in the Army is Not on 'First Come First Serve' basis. All candidates reporting at the stadium will be checked for suitablility for enrollment in the Army. No one will be left out provided they have collected token. Candidates will sit and move as per their token number. Hence, candidates are advised not to rush to the entry gate and create any kind of stampede. Remember, it may lead to injury rendering a candidate permanently unfit

for entry into the Armed Forces. All are advised to maintain silence, behave in a disciplined manner and follow the instructions being given by the Police and ARO Staff. Those who create unruly scene will be prosecuted under the law of the land after arrest by the Police.

ఆర్మీలో చేరదలచినవారు "మొదట వచ్చినవారికి ప్రాధాన్యత" అనే సూత్రం వర్తించును. ఆర్మీలో పాల్గొనడానికి వచ్చినవారందరి అర్హతలను చెప్పిన విధంగా ఉండుటకై పరిశీలించబడును. ఎటువంటి గాయంతో ఉన్న అభ్యర్థులు ఆర్మీ దళంలో పాల్గొనుటకు అనర్హులు. అందువలన, అభ్యర్థులు ప్రవేశద్వారము వద్ద ఎటువంటి తొక్కిసలాట జరపరాదు. ప్రతిఒక్కరిని పరిశీలించిన పిమ్మట ఈ ర్యాలీలో పాల్గొనటానికి అర్హులే. ప్రతిఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండవలెను. పోలీసు మరియు ఎ.ఆర్.ఒ. సిబ్బంది సూచించిన విధంగా నడుచుకొనవలెను. లేనిచో వారిని పోలీసులకు అప్పగించి తగిన శిక్ష విధించబడును.

(m) Candidates can exercise their discretion after collection of token to either sit in the enclosure made as per token number or they can go out for meals/rest and be back latest by 0400 hours in the morning. Candidates who have collected tokens and are returning in the morning must sit as per the seating plan based on token numbers.

అభ్యర్థులు టోకెన్స్ తీసుకున్న తరువాత వారు భోజనం లేదా విశ్రాంతి కొరకు వెళ్ళవచ్చును. కాని ఇచ్చిన కాలం ప్రకారం అనగా ఉదయం గం. 4.00 లకు తప్పనిసరిగా వారికి నిర్ణయింపబడిన స్థానంలో హాజరుకావలెను.

(n) **Text given in English language will be treated as correct in case of mismatch of interpretation in Telugu language.**

ఈ పత్రములో తెలుగు అనువాదములో ఎటువంటి తప్పులు ఉన్ననూ అవి పరిగణనలోకి తీసుకొనబడవు. ఆంగ్లములో ముద్రించబడినదానికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడును.

(o) Candidates are advised to bring their Rain Coat / Umbrella.

అభ్యర్థులు తమ వాన తొడుగు / గొడుగు తెచ్చుకోవలెను.

**Disclaimer.** Information given above is liable to change without notice. Candidates are advised to keep themselves updated with details viz. Eligibility Conditions, venue etc at www.ap.nic.in

పైన ఇచ్చిన సమాచారము నోటీసు ఇవ్వకుండా మార్పు చేయవచ్చును. అర్హత నిబంధనల కొరకు, ప్రదేశము కొరకు మరియు ఇతర వివరాల కొరకు తరచు www.ap.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించవలెను.

ARO, VISAKHAPATNAM